# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ సంచిక :02 సంపుటి :175 ఎడిటర్ : వి. శ్రీనివాసరావు పేజీలు :8 ఆదివారం సెప్టెంబర్ 14 2025




## నీటి వాటాను సాధించడంలో
# కేసీఆర్ విఫలమయ్యారు.

కేసీఆర్ నిర్లక్ష్యం కారణంగానే ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాలను తరలించుకుపోయిందని, ఏపీ అక్రమ తరలింపును ఆధారాలతో సహా కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ ముందు నివేదించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి న్యాయమైన వాటా సాధించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 23 నుంచి 25 వరకు ఢిల్లీలో కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్ విచారణ జరగనున్న నేపథ్యంలో, ట్రైబ్యునల్ ముందు వినిపించాల్సిన వాదనలపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాను సాధించేందుకు గట్టిగా పట్టుబట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు అవసరమైన బలమైన వాదనలను వినిపించాలని ఆయన అన్నారు. కృష్ణా నదిపై చేపట్టిన ప్రాజెక్టుల వివరాలన్నింటినీ ట్రైబ్యునల్ ముందుంచాలని ఆదేశించారు. గతంలో సరైన శ్రద్ధ కనబరచకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆయన అన్నారు. కృష్ణా జలాల్లో వాటా సాధించడంలో కేసీఆర్ విఫలమయ్యారని, నీటి వాటాల విషయంలో ఆయన తెలంగాణకు ద్రోహం చేశారని విమర్శించారు. పాలమూరు, దిండి వంటి అనేక ప్రాజెక్టులను పెండింగ్‌లో ఉంచారని ఆరోపించారు.

## ఆరు నుంచి తొమ్మిది నెలల్లో
# ఉప ఎన్నికలు రావడం ఖాయం

**రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఆ 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి: కేటీఆర్ సవాల్**



తెలంగాణ రాజకీయాలు మరోమారు వేడెక్కాయి. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల విషయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల చేత రాజీనామాలు చేయించి ఎన్నికలకు వస్తే ఎవరి సత్తా ఏమిటో తేల్చుకుందామని అన్నారు. "రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే, నీవు మగాడివైతే ఆ 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు. ఎన్నికల్లో చూసుకుందాం" అని వ్యాఖ్యానించారు. రాబోయే ఆరు నుంచి తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. గద్వాల బీఆర్ఎస్ సభలో కేటీఆర్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఆయన నిజంగా మగాడైతే ఆ పది మంది ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించాలి. అప్పుడు ఎన్నికల్లో ప్రజలు ఎవరి పనితీరు బాగుందో నిర్ణయిస్తారు" అని అన్నారు. గతంలో ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఆ మాటను ఎందుకు గుర్తుచేసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. "అవసరమైతే రైలు కింద తలపెడతా కానీ కాంగ్రెస్‌లో చేరను అని చెప్పిన వ్యక్తి ఆయనే. ఇప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారాను అంటున్నారు. అది నిజంగా నియోజకవర్గ అభివృద్ధి కోసమా లేక ఆయన సొంత అభివృద్ధి కోసమా?" అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ పలు సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో 563 గ్రూప్-1 ఉద్యోగాలను ఒక్కొక్కటి రూ. 3 కోట్ల చొప్పున అమ్ముకున్నారని, దీని ద్వారా దాదాపు రూ. 1,700 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. రైతులకు అందాల్సిన యూరియాను కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని... రైతులు ఎండలో, వానలో యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తోందని ఆయన మండిపడ్డారు.

## ఎవరి హద్దులో వారు ఉంటే మంచిది:

### -కొండా సురేఖపై కాంగ్రెస్ ఎమ్మెల్యే తీవ్ర వ్యాఖ్యలు



తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోమారు బహిర్గతమయ్యాయి. మంత్రి కొండా సురేఖ వ్యవహార శైలిపై సొంత పార్టీకే చెందిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఎవరి పరిధిలో వారు వ్యవహరిస్తే మంచిదని మంత్రి సురేఖకు ఆయన బహిరంగంగా హెచ్చరిక జారీ చేశారు.

తన నియోజకవర్గ పరిధిలోని విషయాల్లో మంత్రి కొండా సురేఖ జోక్యం చేసుకోవడంపై నాయిని రాజేందర్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మంత్రి పదవిలో ఉన్నవారు నియోజకవర్గాలను కలుపుకొని ముందుకు వెళ్లాలని, అనవసరంగా చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేయకూడదని ఆయన సూచించారు. తన నియోజకవర్గంలోని ప్రసిద్ధ భద్రకాళి ఆలయ కమిటీ సభ్యుల నియామకంలో మంత్రి సురేఖ తనకు నచ్చిన వారికి పదవులు ఇప్పించడం సముచితం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన నాయిని, మంత్రి జోక్యం గురించి పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళతానని స్పష్టం చేశారు. ఒకే పార్టీకి చెందిన మంత్రి, ఎమ్మెల్యే మధ్య ఇలాంటి బహిరంగ విమర్శలు వెలువడటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఆలయ కమిటీ నియామకాల వివాదం వీరి మధ్య విభేదాలను మరింత తీవ్రతరం చేసింది.

## తుదిదశకు భోగాపురం
# ఎయిర్‌పోర్ట్ పనులు



మార్చి, ఏప్రిల్‌లోగా ఈ రహదారి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎలివేటెడ్ కారిడార్ కూడా ప్రతిపాదనలో ఉంది. బీచ్ కారిడార్ నిర్మాణం కోసం కూడా డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం. విశాఖ నుంచి కొచ్చికి కనెక్టివిటీ- కోసం వినతులు వచ్చాయి. విశాఖ నుంచి అంతర్జాతీయ కనెక్టివిటీ- పెంచేందుకు దృష్టి సారించామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

రన్ వే, ఎర్త్ వర్క్, ట్యాక్సీ స్టాండ్ 100 శాతం పనులు అయ్యాయని.. -టె-ర్మినల్ 79, ఏటిసి 90, బిల్డింగ్స్ 62, కనెక్టింగ్ రోడ్లు 68 శాతం పూర్తయిందని వెల్లడించారు. 2026 జూన్ లో ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని శుభవార్త చెప్పారు. విశాఖ నుంచి ఎయిర్ పోర్ట్ రాకపోకల కోసం సులభతరమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ 2026 లోపు ఏడు రహదారులను పూర్తి చేస్తామని వివరించారు. ఎయిర్ పోర్ట్ అనుసంధానంగా బీచ్ కారిడార్ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వ్యక్తిగత ప్రయోజనాల కోసం బీచ్ కారిడార్ ఎలైన్మెంట్ మార్చారన్నారు. పెట్టు-బడిదారులను భయపెట్టి అభివృద్ధిని అడ్డుకుంది వైసీపీ అని విమర్శించారు.. ప్రభుత్వం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే వైసీపీ అడుగడుగునా అడ్డు పడుతుందని ఆరోపించారు. నిర్మాణం పూర్తికాని మెడికల్ కాలేజీల కోసం మాత్రమే పీపీపీ మోడ్ లో చేయడానికి ప్రయత్నిస్తున్నామని.. కానీ వైసీపీ రౌడీయిజం చేస్తుందన్నారు.

రెండు దశల్లో భోగాపురం విమానాశ్రయం నిర్మాణాన్ని పూర్తి చేయనున్నారు. రూ. 4,592 కోట్ల వ్యయంతో తొలు దశలో 22 ఏరో బ్రిడ్జ్‌లు, 81,000 చదరపు మీటర్ల టెర్మినల్ బిల్డింగ్ నిర్మించనున్నారు. 2,203 ఎకరాల్లో విమానాశ్రయం విస్తీర్ణం పూర్తి చేయనున్నారు. ఇతర అవసరాలకు ఇటీవల మరో 500 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఒక్కోటీ- 3.8 కి.మీ. పొడవుతో రెండు రన్‌వేలు నిర్మిస్తున్నారు. ఏటా ప్రయాణికులు ఆరంభంలో 60 లక్షలమంది ఉండగా, అంచెలంచెలుగా ఈ సంఖ్య నాలుగు కోట్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. 2030 ప్రారంభంలో రెండోదశ నిర్మాణ పనులు మొదలు కానున్నాయి.

## కొడంగల్‌కు తరలించిన డెంటల్ కాలేజీని
# మళ్లీ తెచ్చుకుంటాం



సిద్దిపేటకు మంజూరైన బీడీఎస్ కళాశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొడంగల్‌కు తరలించుకుపోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కాలేజీని మళ్లీ సిద్దిపేటకు తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలోని వైశ్య భవన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, ఒక సమాజ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, దానికి ఉపాధ్యాయులే కీలకమని అన్నారు. తాము సిద్దిపేటను ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామని గుర్తుచేశారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులపై అత్యంత ప్రభావం చూపేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత వారిపై ఉందని తెలిపారు. ప్రస్తుతం యువత డ్రగ్స్, గంజాయి, ఆన్‌లైన్ గేమ్స్ వంటి వ్యసనాల బారిన పడుతోందని హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. విద్య అనేది కేవలం ఉద్యోగాలు, ర్యాంకుల కోసమే కాకుండా, ఒక ఉత్తమ సమాజ నిర్మాణానికి ఉపయోగపడాలని అభిప్రాయపడ్డారు. విద్యార్థులను శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారుచేయడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని, గెలుపు ఓటములను తట్టుకునే స్ఫూర్తిని అవి అందిస్తాయని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యా రంగంలో సిద్దిపేట జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. గురుపూజోత్సవం రోజున ప్రభుత్వం కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులనే కాకుండా ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా సత్కరించి వారి సేవలను గుర్తించాలని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రతి పథకం నిజమైన లబ్ధిదారులు చేరేలా కృషి చేస్తాము

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు





కొత్తపల్లి గోరి, మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్): కొత్తపల్లిగోరి మండలం చెంచుపల్లి గ్రామస్తులకు ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. కొత్తపల్లిగోరి మండలం చెంచుపల్లి గ్రామంలో ఐటీడీఏ నిధులు రూ.143.19 లక్షలతో చెంచుపల్లి నుండి ఆర్ అండ్ బీ రోడ్డు రేగొండ మండల కేంద్రం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై, టెంకాయ కొట్టి అట్టి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన వేదికపై గ్రామానికి చెందిన మొత్తం 16 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతి పథకం నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తానని అన్నారు. ప్రజల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు అవుతూ, అర్హులందరికీ న్యాయం జరిగేలా అధికారులతో సమన్వయం చేస్తానన్నారు. చెంచుపల్లి గ్రామం ప్రభుత్వ భూమిలో చెంచుపల్లి గ్రామ అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కొత్త రేషన్ కార్డుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రజలను చెప్పులరిగేలా తిప్పించుకొని ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రచార ప్రభుత్వం ఏర్పడ్డాక పేదలకు రేషన్ కార్డులు ఇస్తుంటే, అది చూసి ఓర్చుకోలేక ప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు మహిళల, పేదల సంక్షేమం గుర్తుకు రానివారు, అధికారం కోల్పోయాక మహిళలు పేదల సంక్షేమం గురించి సన్నాయి నొక్కులు నొక్కుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. చేతిలో చిల్లిగవ్వ లేకుండా గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలు తిరిగే పరిస్థితి లేకుండేదని, కానీ, అత్యవసర పరిస్థితుల్లో ఫ్రీగా బస్సు ఎక్కి తిరిగే పరిస్థితి ప్రస్తుతం మహిళలకు ప్రజా ప్రభుత్వం కల్పించిందన్నారు. ఫ్రీ జర్నీ పథకమే కాకుండా, మహిళా సంఘాల ద్వారా బ్యాంకు లీకేజీ రుణాలు అందజేస్తూ, ఆర్టీసీ బస్సులకు ఓనర్లను చేయడమే కాకుండా, పెట్రోల్ బంకులకు ఓనర్లను కూడా చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రుణాలను వృధా చేయకుండా, మంచిగా సద్వినియోగం చేసుకొని, అభివృద్ధి పథంలో స్వయం సహాయక సంఘాల నడుపు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గురోజు కిష్టయ్య, కోడంచ ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, మాజీ ఎంపీపీ లక్ష్మీ రవి, ఓబీసీఎల్ మండల అధ్యక్షులు పొనుగోటి బ్రహ్మం, టౌన్ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి, మైస భక్షపతి, మేకల బిక్షపతి, రేగొండ గోరుకొత్తపల్లి సహాయ వేల పర అసియేషన్ ఎన్జీఓ వెన్నెల కోమల తదిరులు పాల్గొన్నారు.



## నూతన వాటర్ ప్లాంట్స్ ఓపెనింగ్ చేసిన ఎమ్మెల్యే రేవూరి, కూడా చైర్మన్ ఇనగాల

పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్):
సంగెం మండలం కోట వెంకటాపురం (హవేలి) గ్రామంలో బాలవికాస వారి సహకారంతో ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 1.50 లక్షలతో నూతన వాటర్ ప్లాంట్ ను మరియు సంగెం మండలం కృష్ణానగర్ గ్రామంలో 3.25 లక్షలతో వాటర్ ప్లాంట్ లను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఇనగాల చారిటబుల్ ట్రస్టు ద్వారా గ్రామస్తులకు వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాళ్లపల్లి శ్రీనివాస్ గ్రామస్తులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 15న బంద్,ఛలో కలెక్టరేట్

## -మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్




రామగుండం మండలం, రిపోర్టర్ – (శుభోదయం న్యూస్): రామగుండంలో రాక్షస పాలన నడుస్తోంది. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ప్రజాస్వామ్యం ఖుని చెస్తున్నారు.ప్రశ్నిస్తే కేసులు. అడిగితే కుల్చివేతలు చేస్తూ రామగుండం ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తు రాక్షస అనందం పోంది తున్నరని, రామగుండం నియోజక వర్గంలో చట్టాలు ఎమ్మెల్యేకు చుట్టాలుగా మారాయని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ బి.ఆర్.ఎస్ నాయకులు కౌశిక హరితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ 21 నెలలుగా అరాచక పాలన సాగుతుందని, కూల్చివేతల పేరుతో చిరు వ్యాపారులను రోడ్డున పడేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. రోడ్డు వెడల్పు పేరుతో జరుగుతున్న కూల్చివేతలు చిరు వ్యాపారుల జీవితాలను నాశనం చేశాయన్నారు.ప్రజలు ప్రశ్నిస్తే కేసులు పెట్టి బెదిరింపులకు పాల్పడుతున్నరని నేపాల్‌లో ప్రజలు అరాచక పాలనను భరించలేక ప్రధాని సీటు దింపేశారని, రామగుండంలో పునరావృతం కాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఒకరు షాపులకు పర్మిషన్ ఇస్తే మరొకరు వచ్చి కూల్చేస్తున్న పరిస్థితి నెలకొన్నదని, దీంతో చిన్న వ్యాపారులు నష్ట పోతున్నారని, వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మీరు గోదావరిఖని ని ఏం చేయదలుచుకున్నారు..? అసలు మీ ప్రణాళిక ఏమిటి..? ప్రజలకు బహిరంగంగా వివరించాలని అన్నారు. ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పాలేరులతో మాట్లాడిస్తున్నారని ఆరోపించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం, ఎన్టీపీసీలో కుల్చివేసినా దుకాణదారులకు నష్ట పరిహారం చెల్లించాలని వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని డిమాండ్ చేసారు. బి.ఆర్.ఎస్ పార్టీ చిరు వ్యాపారులు పట్ల పోరాడుతుందని సోమవారం బంద్‌తో పాటు చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ విలేఖరుల సమావేశం లో మాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, గాధం విజయ, బాదె అంజలి, నాయకులు బోడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి, బోడ్డుపల్లి శ్రీనివాస్ గుంపుల లక్ష్మి, నూతి తిరుపతి, మేతుకు దేవరాజ్, నీరటీ శ్రీనివాస్, తోకల రమేష్, సట్టు శ్రీనివాస్, ఆర్శనపల్లి శ్రీనివాస్, సింహచలం, రత్నకర్, జక్కుల తిరుపతి, బుర్ర వెంకటేష్, ఇరుగురాళ్ల శ్రవన్, ఆవునూరి వెంకటేష్, కర్రీ ఓదేలు, యాసర్ల తిమ్మెతి, చింటూ కొడి రామకృష్ణ, కనకలక్ష్మి, బచ్చాల రాములు, రామారాజు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద గంజాయి పట్టివేత



మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):పోరుగు రాష్ట్రం నుంచి మండలంలో గం జాయి అమ్మడానికి తీసుకొని వస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.శనివారం మంగపేట మండలం బ్రాహ్మణ పల్లి రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద వాహ నాలను తనిఖీ చే స్తుండగా ఆటోలో సతీష్,సాగర్,ఖలీ మ్,దుర్గా ప్రసాద్, శ్రీనాథ్ అనే వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారి ని పట్టుకోని విచా రించగా వారి వద్ద కేజీ 820 గ్రాముల రూ.90 వేల విలువ గల గంజాయిని స్వా ధీనం చేసుకున్నట్లు ఏటూరునాగారం సీఐ అను ముల శ్రీనివా స్,ఎస్సై తిరునగరి వెంకటరంగ సూరి తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన 5 గురు ఒక టీంగా ఏర్పడి సీలేరు నుంచి గంజాయిని తీ సుకు వచ్చి మణు గూరు చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు మంగపేట మండ లంలోని రమణక్క పేటకు చెందిన వ్యక్తి అమ్మడానికి వస్తూ పట్టుపడినట్లు సిఐ శ్రీనివాస్ ఎస్సై సూరి తెలిపారు.వారి నుం డి ఆటో ఫోన్ స్వా ధీనం చేసుకున్నామన్నారు.మండలంలో ఎవరైన గంజాయి అమ్మినా తాగినా కఠి న చర్యలు ఉంటా యని హెచ్చరించారు. గంజాయి గురించి స మాచారం ఇచ్చినవా రికి తగిన పారితో షికం అందజేయనున్నట్లు సీఐ,ఎస్సై తెలిపారు.చాకచ క్యంగా గంజాయి ముఠాను పట్టుకున్న ఎస్సై టీవీఆర్ సూ రిని ఎస్పీ శభరీష్, సీఐ శ్రీనివాస్అ భినందించారు.స మావేశంలో హెడ్ కానిస్టేబుల్ కాంతా రావు,చంద్రమోహన్ సిబ్బంది పాల్గొన్నారు

## డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కొలువుదీరిన పెద్దపల్లి జిల్లా కమిటీ



రామగుండం మండలం, రిపోర్టర్ – (శుభోదయం న్యూస్):పెద్దపల్లి జిల్లా డి జె ఎఫ్ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘంకి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నూరి జేష్ కుమార్ గా మీ అమూల్యమైన ప్రధానమైన ఓటు వేసి గెలిపించినందుకు అలాగే పూజ్యులైన మా గురువు అయినా మానసాని కృష్ణారెడ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ జాతీయ పి ఆర్వో మామిడి స్వామి అలాగే రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కనుకుంట్ల రమేష్ నూతనంగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గాఎన్నికైన కన్నూరి రాజు పెద్దపల్లి జిల్లా కోశాధికారిగా ఎన్నికైన పెయ్యాల రమేష్, అలాగే వాస్తవం రిపోర్టర్ గోదావరిఖని బడికెల కృష్ణ కి మరియు నా మిత్రులకు సోదరులకు పెద్దలకి అందరికీ పేరుపేరునా నా కృతజ్ఞత తెలుపుతున్నాను.

## ఫైలేరియా నిర్మూలనకై పాఠశాలలలో సర్వే.

కడియం
లింఫాటిక్ ఫైలేరియాసిస్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వ్యాధివ్యాప్తక అంచనా సర్వే పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి ఎం మణి జ్యోత్స్న తెలిపారు. వేమగిరితోట, మాధవరాయుడుపాలెం ప్రాథమిక పాఠశాలలను ఎంపికచేసి ఒకటి రెండు తరగతులలో 17 మంది విద్యార్థులకు జిల్లా సహాయ మలేరియా అధికారి పి శ్రీనివాస్ పర్యవేక్షణలో సబ్ యూనిట్ ఆఫీసర్ పి.శ్రీహరి, లాబ్ టెక్నీషియన్ జె.జగదీష్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి.మురళి కృష్ణ, ఎం.ఎల్.హెచ్.పి లు ఎం.మాధురి, జి.రాము, సిహెచ్.మణిదీప్తి, ఎ.ఎన్.ఎం లు వి.ఉమ, అరుణ మహాలక్ష్మి, ముత్యాలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనిగిరి టిడిపిమండల ఐటీడీపీ అధ్యక్షులుగా మేళం నారాయణ.

కనిగిరి,
శుక్రవారం కనిగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (అమరావతి గ్రౌండ్స్) నందు శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పట్టణ తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షులను అనుబంధ సంఘాల తోపాటు తెలుగుదేశం పార్టీ కనిగిరి మండల ఐ టిడిపి అధ్యక్షులు గా మేళం. నారాయణ ను నియమిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటిస్తూ. మేళం నారాయణ ను అభినందించారు. కనిగిరి మండల తెలుగుదేశం పార్టీ ఐటీడీపీ అధ్యక్షులుగా మేళం నారాయణ నుకనిగిరి మండల టీడీపీ అధ్యక్షులు కొండ కృష్ణారెడ్డి. ఎడవల్లి మాజీ సర్పంచ్ నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి కనిగిరి సాయిబాబా దేవస్థానం ప్రధాన కార్యదర్శిబాలు ఓబుల్ రెడ్డి కనిగిరి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పిచ్చాలశ్రీనివాసరెడ్డి . తెలుగుదేశం మండల నాయకులు జి ఎన్ ఆర్ ,మాజీ సర్పంచ్. సైకం.. మాలకొండ రెడ్డి వెంకటరెడ్డి .ఏరుకులరెడ్డి . జగన్ మోహన్ రెడ్డి తిరుమల శ్రీను రెడ్డి నాగేశ్వరరావు ములే..శ్రీనురెడ్డి మేళం నారాయణ ను అభినందించిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు

## టెక్స్ అకాడమీ ఆధ్వర్యములో మెగా జాబ్ మేళా

### -వెయ్యి మందికి పైగా విద్యార్థులు హాజరు



తెలంగాణ స్టేట్ బ్యూరో,దొమ్మాటి శివ కుమార్ (శుభోదయం న్యూస్),సెప్టెంబర్ 13: భారతదేశంలో ప్రముఖ నైపుణ్యాభివృద్ధి సంస్థల్లో ఒకటైన టెక్స్ అకాడమీ సికింద్రాబాద్లో మెగా జాబ్ మేళా నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఎనిమిది బ్రాంచుల నుంచి వెయ్యి మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. 22 కంపెనీలు, 45 మంది రిక్రూటర్లు ఐటీ, బీఎఫ్ఎస్ఐ, డిజిటల్ మార్కెటింగ్, మెడికల్ కోడింగ్, ఆటోసీఏడీ, బీఐఎం వంటి 30 విభాగాల్లో అవకాశాలు అందించారు. ఆన్–ది–స్పాట్ ఇంటర్వ్యూలు, ప్లేస్‌మెంట్ ఆఫర్లు ఇచ్చారు. నిపుణులచే కెరీర్ కౌన్సెలింగ్, మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. 520 పైగా విద్యార్థులకు ప్లేస్‌మెంట్‌లు లభించాయి. ఈ సందర్భంగా టెక్స్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ జహీరుద్దీన్ షేక్ మాట్లాడుతూ... విద్యార్థులకు పరిశ్రమకు తగ్గ నైపుణ్యం అందించి ప్రముఖ రిక్రూటర్లతో కలపడమే లక్ష్యమన్నారు. ఈ జాబ్ మేళా వివిధ రంగాల్లో కెరీర్‌ను అభివృద్ధి చేయడంలో మరో ముందడుగుగా చెప్పవచ్చన్నారు. టెక్స్ అకాడమీ 14 ఏళ్లలో 4 రాష్ట్రాల్లో 8 శాఖల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు. 240 పైగా నిపుణులైన శిక్షకులతో 50 పైగా అధునాతన కోర్సులను అందిస్తోందని పేర్కొన్నారు. భారతదేశంలో విశ్వసనీయమైన ఎడ్యుకేషన్ బ్రాండ్లలో ఒకటిగా (2024) గుర్తింపు పొందిన ఈ అకాడమీ, 50,000 పైగా నిపుణులకు శిక్షణ ఇచ్చిందన్నారు. 85 శాతం విజయాన్ని నమోదు చేసిందన్నారు. మా సంస్థకు టాప్ 10 డేటా సైన్స్ ఇన్‌స్టిట్యూట్లు %–% 2023 (సిలికాన్ ఇండియా), బెస్ట్ ఎమర్జింగ్ ట్రైనింగ్ అకాడమీ %–% 2023 (బ్రాండ్స్ ఇంపాక్ట్), మోస్ట్ ట్రస్టెడ్ ఎడ్యుకేషన్ బ్రాండ్ %–% 2024, ఇండియన్ ఐకానిక్ స్కిల్ %ఽ% కెరీర్ ఎంపవరింగ్ ఇన్‌స్టిట్యూట్ %–% 2025 అవార్డులు వచ్చాయన్నారు. రిక్రూటింగ్ భాగస్వాములుగా పెట్రోకాన్ ఇంజినీర్లు, క్యామెల్ క్యూ సాఫ్ట్‌వేర్, జెనెసిస్ ఇన్ఫో ఎక్స్, సువిధా సాఫ్ట్‌వేర్, కపిల్ ఐటీ, సాఫ్ట్‌పాల్, అభిరాం ఐటీ సొల్యూషన్స్ తదితర కంపెనీలు కలవన్నారు.

## ఎన్ టి పి సి పరక్కాలో ఐఎన్టియుసి ఘన విజయం



గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్):ఐ ఎన్ టి యు సి జాతీయ నాయకులు బాబర్ సలీం పాషా ఆధ్వర్యంలో ఎన్టిపిసి పరక్కా ఐఎన్టీయూసీ విజయం సాధించింది.ఎన్టీపీసీ పరక్కా లో శుక్రవారం జరిగిన వెరిఫికేషన్ ఎలక్షన్ లో ఐఎన్టియూసీ ఘనవిజయం సాదించింది. సోల్ బార్గనింగ్ 62.5 శాతం ఓట్లు సాధించి విజయం సాదించారు.మొత్తం ఓట్లు 178 కాగా 176 ఓట్లు పోలు అయ్యాయి. అందులో 110 ఓట్లు రాగా సిఐటియు 65 ఓట్లు లభించాయి. దాంతో ఐ ఎన్ టి యు సి 45 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది. బాబర్ సలీం పాషా నేతృత్వంలో ఐఎన్టియుసి విజయం సాధించడం పట్ల బాబర్ సలీం పాషా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కొంద్ర వెంకటేష్, అంతర్గాం గోపి, మాదాసు రవీందర్, బూపెల్లి మల్లేష్ లు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజెంటేషన్ పాఠశాలకు మాజీ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అవార్డులు ప్రధానం

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొ మ్మాటి శివ కుమార్ (శుభోదయం న్యూస్),సెప్టెంబర్ 13: విద్యార్థుల భవితకు ఉపాధ్యాయులే మార్గదర్శకులని, సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. శనివారం సిద్దిపేటలోని ఓ ఫంక్షన్ హాల్లో సిద్దిపేట జిల్లా పరిధిలోని గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యాల అసోసియేషన్ (టీఆర్ ఎస్ఎంఎ-ట్రస్మా) ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని హరీష్ రావు అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ... సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులది కీలక పాత్ర అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ సందర్భంగా హరీష్ రావు ప్రజెంటేషన్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జ్యోతిని శాలువాతో సత్కరించి ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలు అవార్డును అందజేశారు. అదేవిధంగా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా బిక్షపతినీ శాలువాతో సత్కరించి అవార్డును అందజేసి అభినందించారు.అనంతరం ప్రిన్సిపాల్ సిస్టర్ జ్యోతి మాట్లాడుతూ.. ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా



అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లిలో మత్తుమందు తయారు కేంద్రం గుట్టురట్టు

### -పాఠశాల బిల్డింగ్ లో మత్తుమందు తయారు

### -పక్క సమాచారంతో దాడులు నిర్వహించిన ఈగల్ టీం

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 13: బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మేధా హై స్కూల్ లో ఈగల్ టీం అధికారులు దాడులు నిర్వహించారు. ఈగల్ టీం, నార్కోటిక్స్, టస్కు ఫోర్సు, మరో 4 శాఖల బృందాలు పక్క సమాచారం మేరకు దాడులు నిర్వహిస్తున్నారు. పాఠశాలలో ఆల్ఫాజోలం మత్తు మందును కల్తీకల్లు తయారు చేయడానికి ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. డ్రగ్స్ తయారు చేసే యంత్రాలను, ఐదు కిలోల డ్రగ్స్, 20 లక్షల రూపాయల నగదు ను ఈగల్ టీం గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మేధా స్కూల్ భవనంలో మత్తు పదార్థాలు తయారు చేస్తున్నట్లు గుర్తించిన ఈగల్ టీం వారిని విచారిస్తున్నారు. గత కొంతకాలంగా



పాఠశాలలోనే అక్రమంగా మత్తు పదార్థాలను తయారు చేస్తున్నట్లు ఈగల్ టీం గుర్తించింది. విచారణ కొనసాగుతుందని ఈగల్ టీం ఎస్పీ తెలిపారు. దర్యాప్తు చేసిన అనంతరం శనివారం ఉదయం పూర్తి వివరాలను వెల్లడిస్తామని పేర్కొన్నారు.



# చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి ఐ ఎస్ ఓ 21001:2018 సర్టిఫికేషన్

హైదరాబాద్, (శుభోదయం న్యూస్): హైదరాబాద్‌లోని గండిపేటలో ఉన్న చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , ఐఎఓ 21001:2018 %-% ఎడ్యుకేషనల్ ఆర్గనైజేషన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ (ఈఓఎమ్ఎస్ ) సర్టిఫికేషన్‌ను పొందింది. నాణ్యమైన విద్య, విద్యార్థి-కేంద్రీకృత బోధనకు సిబిఐటి ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్టిఫికేట్‌ను సిబిఐటిలో జరిగిన ఒక సమావేశంలో అధికారికంగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు, డైరెక్టర్ ఐక్యూఎసి ప్రొఫెసర్ ఎన్.వి. కోటేశ్వర రావు, ఐఎస్ఓ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సి. రవి కుమార్ రెడ్డి మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ విజయం అంతర్జాతీయ ప్రమాణాలకు, నిరంతర అభివృద్ధికి, విద్యా రంగంలో శ్రేష్ఠతకు సిబిఐటి కట్టుబడి ఉందని తెలియజేస్తుంది. హెచ్ వైఎమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ. శివయ్య ఈ సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ శివయ్య మాట్లాడుతూ, సిబిఐటి యొక్క బలమైన విద్యా విధానాలను, నిరంతర అభివృద్ధికి దానికున్న నిబద్ధతను ప్రశంసించారు. ఐఎస్ఓ 21001:2018 సర్టిఫికేషన్ ఉన్నత విద్యలో సిబిఐటి యొక్క ఖ్యాతిని మరింత పెంచుతుందని ఆయన అన్నారు.ఈ గుర్తింపు పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు మాట్లాడుతూ, ఈఓఎమ్ఎస్ అవసరాలకు అనుగుణంగా ఉన్నత నాణ్యత గల విద్యను అందించాలనే సిబిఐటి నిబద్ధతకు ఈ సర్టిఫికేషన్ నిదర్శనమని అన్నారు. ఈ విజయం సమష్టి కృషి, టీమ్‌వర్క్‌తో సాధ్యమైందని, ఈ ఘనత సాధించడానికి సహకరించిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపుతో, ప్రపంచ స్థాయి విద్యను అందించడానికి, విద్యార్థుల సంతృప్తిని పెంచడానికి సిబిఐటి తన లక్ష్యాన్ని పునరుద్ఘాటించింది.



# వనవాసీ కళ్యాణ పరిషత్ ఉచిత వైద్య శిబిరం




మంగపేట,మండల రిపోర్టర్- తులసి( శుభోదయం న్యూస్ ):మంగపేట మండలం వాగొడ్డుగూడెం కొత్త చీపురు దుబ్బ గ్రామాలలో గ్రామంలో 97 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌరట్ల అశోక్,ప్రఖం డ ప్రముఖ్ చౌలం సాయిబాబు,మెడిసి న్ డిస్టబ్యూటర్ పం డా జగదీశ్,తాటి. సారయ్య,అంగన్వా డీ టీచర్ కొమరం చంద్రకళ,ఆశా వర్కర్ పాయం పార్వతి, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా నాయ కులు గట్టిపల్లి అర్జున్,పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్. టీచర్ తాటి సుజాత, గ్రామస్తులు పాయం వెంకట్,పీల్డ్ అసి స్టెంట్ మంకిడి నాగేష్,పాల్గొన్నారు.

# పల్లె సృజన సందర్శ సందర్శించిన ఎసిఐసి - సిబిఐటి ఇన్నోవేటర్స్

హైదరాబాద్, శుభోదయం న్యూస్: చైతన్య భారతీ ఇన్విట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లోని అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ ఆధ్వర్యంలో, గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్ ప్రోగ్రామ్ (గ్రిప్) కోహార్ట్ %×××%లో పాల్గొన్న విద్యార్థుల కోసం పల్లె సృజనకు అవుట్‌రీచ్ సందర్శన నిర్వహించారు. గ్రామీణ ఆవిష్కరణలు, జ్ఞాన పంచుకోవడం, సమాజ సాధికారత కోసం కృషి చేసే ఈ స్వచ్ఛంద సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో విశేష సేవలు అందిస్తోంది.

రిటైర్డ్ బ్రిగేడియర్ గణేశం నేతృత్వంలోని పల్లె సృజన, గ్రామీణ ప్రాంతాల నుండి కొత్త ఆలోచనలను గుర్తించడం, మార్గదర్శనం చేయడం, వాటిని వాణిజ్యపరచడం వంటి అంశాల్లో పయనీకులుగా నిలిచింది. సందర్శన సందర్భంగా బ్రిగేడియర్ గణేశం, పల్లె సృజన యొక్క లక్ష్యం, దృష్టి మరియు వాలంటీర్ ఆధారిత ప్రత్యేక విధానాన్ని వివరించారు. గ్రామీణ సమస్యలను సానుభూతితో అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలనే "సమ్వేదన" తత్వాన్ని ఆయన ప్రాముఖ్యతగా చెప్పారు.

క్రియేటివ్ మైండ్స్ సీఈఓ శ్రీ బి. సుబాష్ చంద్ర పల్లె సృజనతో కలిసి విద్యార్థులకు అవుట్‌రీచ్ సెషన్ నిర్వహించారు. ఈ సెషన్‌లో పలు గ్రామీణ ఆవిష్కరణలను ప్రదర్శిస్తూ, ఆలోచనల సేకరణ నుండి నమూనా తయారీ, ప్రోటోటైపింగ్ మరియు వాణిజ్యీకరణ వరకు జరిగే ప్రయాణాన్ని వివరించారు. ఎసిఐసి - సిబిఐటి బృందం మరియు విద్యార్థి ఇన్నోవేటర్లకు ఆలోచనల సేకరణ, డాక్యుమెంటేషన్, ప్రోటోటైప్ అభివృద్ధి, ధృవీకరణ మరియు పేటెంటింగ్ ప్రక్రియలపై సమగ్ర అవగాహన కల్పించారు.తర్వాత జరిగిన ప్రత్యక్ష ప్రదర్శనలో పోల్ క్లైంబింగ్ మెషిన్, మల్టీపర్పస్ మాన్యువల్ వీడర్ %ఢ% సీడ్ డ్రిల్లర్, మంచానికి పరిమితమైన రోగుల కోసం మల్టీపర్పస్ బెడ్, కొబ్బరి షీల్డర్, వరి నాటే పరికరం, ఎద్దుల బండి స్ప్రేయర్, సౌర ధాన్య రోటేటర్, అడ్జస్టబుల్ వాకర్, మార్పు చేసిన కార్ట్స్, మడతపెట్టే సీటింగ్ కలిగిన ట్రావెల్ బ్యాగ్స్, ట్రాఫిక్ జామ్ సిగ్నలింగ్ సొల్యూషన్స్, పబ్లిక్ వాటర్ టాప్ డిజైన్లు వంటి పలు సృజనాత్మక పరిష్కారాలను చూపించారు.

సందర్శన గురించి మాట్లాడుతూ సిబిఐటి ఇన్నోవేషన్ %ఢ% ఇన్క్యుబేషన్ డైరెక్టర్ సలహాదారు డా. యు. కె. చౌధరి గారు అన్నారు.

"పల్లె సృజన ఒక సంస్థ మాత్రమే కాదు, అది గ్రామీణ ప్రతిభను వేడుక చేసుకునే ఒక ఉద్యమం. ఈ సందర్శన మా ఇన్నోవేటర్లలో సానుభూతితో సమస్యలను పరిష్కరించే దృక్పథాన్ని కలిగించింది మరియు దీర్ఘకాలిక ప్రభావం కలిగించే పరిష్కారాలను రూపకల్పన చేయడానికి ప్రేరేపించింది."

అలాగే బ్రిగేడియర్ గణేశం గ్రామస్థాయి దిగుమతి-ఎగుమతి అంచనాలు, వికేంద్రీకృత తయారీ వేదికలు మరియు ఎగ్జిబిషన్ల ద్వారా మార్కెటింగ్ ఆవిష్కరణల ప్రాముఖ్యతను వివరించారు. ఇవి గ్రామీణ సమాజాలకు "స్వయం సమృద్ధి" సాధించడంలో కీలకమని ఆయన పేర్కొన్నారు.

ఈ అవుట్‌రీచ్ కార్యక్రమం పాల్గొన్న విద్యార్థులకు ఫ్రుగల్ ఇన్నోవేషన్ మోడల్స్ పై విలువైన పరిచయం కల్పించింది. గ్రామీణ సవాళ్లను లోతుగా అర్థం చేసుకోవడానికి, సమాజానికి ఉపయోగపడే సృజనాత్మక పరిష్కారాలను రూపొందించడానికి ప్రేరణనిచ్చింది.





# బకాయిలు చెల్లించకపోతే విద్యార్థులతో ప్రజా భవన్ ముట్టడిస్తాం

### -నీల నాగరాజు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 13: జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నీల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు పదివేల కోట్ల బోధనా రుసుముల బకాయిలు ఉన్నాయని,గత 4 సంవత్సరాలుగా నిర్ణీత సమయానికి స్కాలర్షిప్పు,ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడం వల్ల బడుగు,బలహీన వర్గాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.డిగ్రీ,ఇంజనీరింగ్,ఫార్మసీ,బీఈడీ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు పై చదువుల,ఉద్యోగాల నిమిత్తం సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు వెళ్తే ఫీజు బకాయిలు రానందున,విద్యార్థులే చెల్లించి తమ సర్టిఫికెట్లను తీసుకెళ్లాలనే షరతులు విధిస్తున్నారని తెలిపారు.ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు ఇవ్వకపోవడం వల్ల కళాశాలలు నడపలేక పోతున్నామని,అధ్యాపకులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ఉన్నామని కాలేజీ యాజమాన్యాలు వాపోతున్నాయని అన్నారు.ఈ నెల 15 నుండి వృత్తి విద్యాసంస్థలు,16 నుండి డిగ్రీ,పీజీ కళాశాలలు నిరవధికంగా బంధు చేస్తామని ప్రకటించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు.బకాయిల్ని ఒకేసారి కాకున్నా దశలవారీగా ఐనా విడుదల చేసి కళాశాలలకు భారాన్ని తగ్గించి,విద్యార్థుల భవిష్యత్ ఆగమ్య గోచరం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని అన్నారు.లేని పక్షంలో రాష్ట్రంలోని లక్షల మంది విద్యార్థులతో ప్రజాభవన్ ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.దయాకర్,రవికృష్ణ,మోహన్,రాజేందర్,శ్రీధర్,వినయ్,ప్రకాష్,సురేందర్,ప్రభంజన్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):

ఈరోజు ఎర్రగడ్డ డివిజన్ భరత్ నగర్ ఎక్స్ రోడ్డులోని 11 పనులకు గాను 294.2 లక్షల రూపాయల వ్యయంతో (భరత్ నగర్ ఎక్స్ రోడ్డు, నేతాజీ నగర్, సుల్తాన్ నగర్, ప్రేమ్ నగర్, శంకర్ లాల్ నగర్, రాజీవ్ నగర్) లలో సీసీ రోడ్లకు మరియు యూసుఫ్ గూడా డివిజన్ లోని నవోదయ కాలనిలో 7 పనులకు గాను 178.35 లక్షల రూపాయల వ్యయంతో (నవోదయ కాలని, మారుతి నగర్, కమలాపురి కాలని, ఇంజనీర్స్ కాలని) సీసీ రోడ్లకు మరియు యూసుఫ్ గూడా డివిజన్ లోని లేబర్ అడ్డా రోడ్డు లో 14 పనులకు గాను 377.35 లక్షల రూపాయల వ్యయంతో %బాచీ% నగర్, యూసుఫ్ గూడా బస్తీ, శ్రీ కృష్ణ నగర్, హైలం కాలని సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం పబ్లిక్ మీటింగ్ లో పాల్గొన్నారు. అనంతరం ఉప ఎన్నికల నేపథ్యంలో ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని ఓటర్ల జాబితాను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ %+నవీజ% మేయర్ విజయలక్ష్మి గద్వాల్, రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, తాహెర్ బిన్ అహ్మెద్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహీర్ బిన్ అమ్దాన్ గారు, అజహరుద్దీన్ జి.ఎన్. రెడ్డి మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఐక్య ఉద్యమాల ద్వారానే దళిత క్రైస్తవులకు న్యాయం

### - డిఎస్ఎం అధ్యక్షుడు వలిగొండ విజయరాజు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 13: ఎస్సీ రిజర్వేషన్ కోసం దళిత క్రైస్తవులు ఐక్య ఉద్యమం చేయాలని దళిత్ సాలిడారిటీ మూవ్మెంట్ (డిఎస్ఎం) అధ్యక్షుడు వలిగొండ విజయరాజు పిలుపు నిచ్చారు. శనివారం 2025 సెప్టెంబర్ 13న చేర్యాలలో గిఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం - దళిత క్రైస్తవులు అనే అంశం పై సదస్సు నిర్వహించా రు. ఈ సదస్సులో వక్త వలిగొండ విజయరాజు పాల్గొని మాట్లాడుతూ భారతదేశ రాష్ట్రపతి ఉత్తర్వు ద్వారా దళిత క్రైస్తవులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో సిక్కులు, బౌద్ధులు ఉద్యమించి సాధించుకున్న ఎస్సీ రిజర్వేషన్ స్ఫూర్తితో భారతదేశంలో దళిత క్రైస్తవులు సాధించుకోలేక పోవడం బాధకారమన్నారు. మతాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవా లని కోరారు. దళిత సాలిడారిటీ మూవ్మెంట్ అందుకోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ సదస్సులో అతిథిగా పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్య నతానియేలు మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం క్రైస్తవులు రాజకీయా ల్లో క్రియా శీలకంగా ముందుండాలని పిలుపు నిచ్చారు. గిఫ్ట్ సొసైటీ అధ్యక్షుడు పి.డేవిడ్ మాట్లాడుతూ క్రైస్తవ యువకులు రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్ఎం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిఎచ్.శ్యామ్ మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగం మీద డిఎస్ఎం ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులు పి.జితేందర్ మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో డిఎస్ఎంను గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్క ఎలియా,దళిత జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.అన్నమ్మ, ఎ.ఆశీర్వాదం, ఎ.ప్రభాకర్, డాక్టర్ క్రిష్టాఫర్, జంగా శ్రీకాంత్, శేఖర్, జాకబ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# జోయాలుక్కాస్ వారి ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీమతి డా.దాసరి సుధ మేడం..

బద్వేల్ నియోజకవర్గం
రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): ఈ రోజు బద్వేల్ నందు శ్రీ రాఘవేంద్ర గ్రాండ్ నందు ప్రముఖ జ్యువెలర్స్ సంస్థ అయినటువంటి జోయాలుక్కాస్ వారు మూడు రోజుల పాటు బద్వేల్ ప్రాంత వాసుల కోసం ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ ఎగ్జిబిషన్ కు గౌరవ ఎమ్మెల్యే గారు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ
జోయాలుక్కాస్ జ్యూవెలరీ సంస్థ గత ఎన్నో సంవత్సరాల నుండి నాణ్యమైన ఆభరణాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందడం జరిగింది అని తెలిపారు. ఇప్పటి వరకు 165 బ్రాంచ్ లు ఏర్పాటు చేసి దేశ వ్యాప్తంగా %ఖూ% సర్టిఫై పొందిన నాణ్యమైన ఆభరణాలు కలిగిన సంస్థ అని తెలిపారు.
కాలానికి అనుగుణంగా ప్రజలకు కావలసిన రీతి లో వివిధ రకాలు డిజైన్స్ తో కూడిన ఆభరణాలు అందిస్తూ ప్రజల మన్నన పొందింది అని తెలిపారు.
అనంతరం ఎమ్మెల్యే వివిధ రకాల ఆభరణాలు ఎగ్జిబిషన్ నందు పరిశీలించడం జరిగింది.అనంతరం నిర్వహకులు మేడం గారిని సన్మానించడం జరిగింది.
ఈ కార్యక్రమం లో మాజీ కూడా చైర్మన్,రాష్ట్ర కార్యదర్శి శ్రీ గురుమోహన్,మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీ సుందర రామిరెడ్డి,బూత్ కన్వీనర్ల రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి శ్రీ యద్దారెడ్డి,అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి శ్రీ పోలి రెడ్డి, శ్రీ నాగేశ్వర్ రావు, గోపవరం జె.సి.యస్ కన్వీనర్ శ్రీ పుల్లయ్య నాయకులు శ్రీ చెన్నకృష్ణా రెడ్డి,ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్

అమీన్పూర్, (శుభోదయం న్యూస్): భక్తి విశ్వాసంతో ఐలాపూర్ మాణిక్ యాదవ్ స్నేహితులతో తిరుమల శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీవారి కటాక్షం ఎల్లప్పుడూ మన మీద ఉండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో ఉండాలి అని భగవంతుడిని ప్రార్థించారు.
ఆధ్యాత్మిక క్షణాలు జీవితాంతం మధురస్మృతులుగా నిలుస్తాయి అని అభిప్రాయపడ్డారు.



## బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న గంగసాని హుస్సేన్ రెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం బుక్కాపురం గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అధ్యక్షతన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ నాయకులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసులు, ముడిమేలపు ఆనందరెడ్డి, గాయకవాడ సుభాషిణి,పందిటి వెంకట లక్ష్మీ, సూరిపోగు మాల్యాద్రి, మొరబోయిన రాధాకృష్ణ, మట్టే అంకబాబు, పిన్నెబోయిన శ్రీ రాములు, కాకు గంగయ్య, గోసు శ్రీను, మొరబోయిన పండు,కుర్ర నాగరాజు బైరబోయిన చెంగళరావు,చింతం సుధాకర్, చింతం బాల నాగయ్య, పిన్నేబోయిన నరసింహులు, చింతం రవి,చింతం నరసింహులు, చింతం మోహన రావు,చింతం వెంకటేశ్వర్లు, కంచర్ల గురవయ్య, పిన్నేబోయిన ఓబయ్య,మొరబోయిన శ్రీనివాసులు,బైరబోయిన కృష్ణయ్య, పందిటి గురవయ్య, చింతం మేఘనాథ్ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద స్కూల్ లో ఘనంగా గ్రీన్ కలర్ డే సెలబ్రేషన్స్





పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): పిడుగురాళ్ల పట్టణంలోని వివేకానంద పాఠశాలలో నర్సరీ ఎల్కేజీ యూకేజీ ఫస్ట్ క్లాస్ విద్యార్థుల చేత ఈ రోజు గ్రీన్ కలర్ డే సెలబ్రేషన్స్ చాలా చక్కగా జరిగాయి. సామాజిక అవగాహనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ కలర్ లో ఉన్నటువంటి నిత్యవసరాలు, కూరగాయలు మరియు పండ్లు మొదలైన వాటి గురించి విద్యార్థులు చక్కని వివరణ ఇచ్చారూ. అవి తీసుకోవడం వల్ల శరీరాన్ని కలిగే లాభాలు ,అది లోపిస్తే శరీరానికి వచ్చేటటువంటి నష్టము అలా అనేక అంశాల పట్ల విద్యార్థులకు %ు% తల్లిదండ్రులకు కూడా అవగాహనపరిచే విధంగా స్కూలు యాజమాన్యం డైరెక్టర్ రామకృష్ణ మాస్టర్%ు% ప్రిన్సిపాల్ సుప్రియ చొరవ తీసుకోవడం శుభ పరిణామం.
ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేశారు అని అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై నిరసన కార్యక్రమం తన్నీరు సింగరకొండ




బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : ఏఐటీయూసీ బాపట్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు కార్మికులను నిర్ధాక్షణంగా తొలగించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలియజేసే కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పాల్గొని మాట్లాడడం జరిగింది.

## జీలుగుమిల్లి మండలంలో నేవీ ఆయుధ డిపోపై అపోహలు వద్దు

### -పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): జీలుగుమిల్లి మండలంలో నేవీ ఆయుధ డిపోపై వ్యాప్తి చెందుతున్న అపోహలను నమ్మొద్దని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఇది ప్రాంత అభివృద్ధికి దోహదం చేసే ప్రాజెక్టు మాత్రమేనని స్పష్టం చేశారు. 1129 ఎకరాల్లో భూసేకరణ జరిగినప్పటికీ, కేవలం 33 ఎకరాల్లోనే డిపో నిర్మాణం జరగనుంది. మిగిలిన భూమిలో ఉద్యోగుల కోసం ఇళ్లు, పాఠశాలలు, ఆసుపత్రి వంటి సౌకర్యాలు ఏర్పడతాయని, కేవలం 37 కుటుంబాలు మాత్రమే ప్రభావితమవుతాయని, వారికి పూర్తి పరిహారం ఇచ్చిన తర్వాతే భూమి ఖాళీ చేయిస్తారని ఎమ్మెల్యే అన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఈ ప్రాజెక్టును తీసుకువచ్చారని తెలిపారు. రాబోయే జనవరిలో శంకుస్థాపన కార్యక్రమం జరగనుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఎంపీ పుట్టా మహేష్ ,ఏ పి ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో నేవీ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై, ప్రాజెక్టు వివరాలను చర్చించారు.



## శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన డ్వాక్రా మహిళా బృందాలు

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):
ఏలూరు జిల్లా చింతలపూడి మండలం పాశ్చనగరం గ్రామం లో చౌక డిపో నెంబర్ 20 ను గతంలో కే గోకవరం చెందిన బి అరుణ కు డిపో ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించడం జరిగింది, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు డిపోలు నిర్వహించడం కష్టమవుతుందని శాసనసభ్యులు వారికి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి పాశ్చనగరం డ్వాక్రా సభ్యురాలు అయిన అబ్బ దాసరి వెంకటరమణకు ఇంచార్జి బాధ్యతలు అప్పగిస్తూ %ఙూ% గారి ద్వారా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది,ఈ విషయంపై డ్వాక్రా మహిళలు అందరూ కలిసి శాసనసభ్యుల వారి కార్యాలయం నకు వచ్చి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ని ఘనంగా సన్మానించారు,అడిగిన వెంటనే రెస్పాండ్ అయినటువంటి శాసనసభ్యులు కు ప్రత్యేక కృతజ్ఞతలు మహిళా మండలి సభ్యులు తెలియజేశారు.

## శాసనసభ్యులు వారి చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా చింతలపూడి మండలం పాశ్చనగరం గ్రామానికి చెందిన అబ్బ దాసరి జ్యోతి 51,000 /- చెక్కు,
కే గోకవరం చెందిన బొందల వెంకటేశ్వరరావు 20,000 /-రూపాయలు చెక్కు,
కే గోకవరం కు చెందిన మల్లెంపల్లి చిట్టెమ్మ 25, 000/- వేల రూపాయలు చెక్కును,
శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ చేతుల మీదుగా అందించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కే గోకవరం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మువ్వా బాబురావు, కే గోకవరం సర్పంచ్ యలమంచి శ్రీనివాసరావు, గోకవరం పిఎసిఎస్ చైర్మన్ మందలపు నాని, పిఎసిఎస్ డైరెక్టర్ తోమ్మండ్రు రవితేజ,పాశ్చనగరం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఎర్రగొర్ల. ఉదయ్ కిరణ్, లింగపాలెం మండల పార్టీ ఉపాధ్యక్షులు తోమ్మండ్రు మల్లయ్య మరియు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

## అభిమాన నేతను అభినందనలతో ముంచేత్తిన నాన్ రెసిడెంట్స్

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ ముద్దుబిడ్డ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ని గత రాత్రి ( శుక్రవారం) హైదరాబాదులో నివాసముంటున్న ప్రవాసీలు అభినందనలతో ముంచేత్తారు



చింతలపూడి ప్రాంత అభివృద్ధికి క్షణం తీరిక లేకుండా, నిరంతరం శ్రమిస్తూ నియోజవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న అభిమాన నేతను ప్రవాసీలు తమ ఆదరాభిమానాలతో ఘనంగా సత్కరించారు. తన పట్ల ఉన్న విశ్వాసానికి,చూపిస్తున్న ఆధార అభిమానులు ఎప్పటికీ మరిచిపోలేనని, ప్రజల విశ్వాసాలను ఆశలను కార్యరూపంలో చూపించడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు. ఒక ప్రైవేట్ హొటల్లో జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని చింతలపూడి ప్రాంతానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రముఖులు, వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.

## అండర్ 17 కబ్బడి విన్నర్స్ శ్రీ శారద హై స్కూల్ విద్యార్థులు

ములకల చెరువు, (శుభోదయం న్యూస్): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల్ లెవెల్ అండర్ 17 కబ్బడి విన్నర్స్ గా శ్రీ శారద హై స్కూల్ విద్యార్థులు నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సనత్ కుమార్ మాట్లాడుతూ అండర్ 17 మండల లెవెల్ కబ్బడి పోటీలు స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరపడం జరిగింది. ఈ పోటీలలో బాయ్స్ అండ్ గర్ల్స్ రెండు విభాగాలలో శ్రీ శారద హై స్కూల్ విద్యార్థులు విన్నర్స్ గా నిలిచారు. అంతేకాకుండా బ్యాడ్మింటన్ లో ఆసిఫ్ , రుత్విక్ లు , విన్నర్ లుగా నిలిచారని ఆయన అన్నారు. సరదా శ్రీ శారద హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు నజీర్ ఈ క్రీడలను ముందుండి విద్యార్థులను విజయం వైపు నడిపించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నజీర్, శ్రీ శారద హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉమ్మడి జిన్నారం మండలం ఫోటో వీడియో గ్రాఫర్ నూతన కార్యవర్గం ఏర్పాటు

జిన్నారం, (శుభోదయం న్యూస్): ఉమ్మడి జిన్నారం మండలం లోని ఫోటో వీడియో గ్రాఫర్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షుడు గుర్రం ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిగా రాళ్లకత్వ వినోద్ ను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా మారి ముత్తు, జెనరల్ సెక్రెటరీ బొడ్డు మనోజ్,జాయింట్ సెక్రటరీ నిరుడి సాయిరాం, క్యాషియర్ ఘర్షకోట్టి నవీన్, సలహాదారులు నాగరాజు, ఎర్రవల్లి ప్రవీణ్, కమిటి సభ్యులుగా బాలాగౌడ్, ప్రసాద్, యాదగిరి,రాజు, మహేష్, నరేందర్, ప్రవీణ్,ఎన్నుకోవడం జరిగింది.



# శాసనసభ్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవోపేతంగా జరిగిన పిఏసిఎస్ ప్రమాణ స్వీకారం

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణం ఆర్కే కన్వెన్షన్ హాల్లో జరిగిన చింతలపూడి పిఏసిఎస్ చైర్మన్ తిరుమెల్లి రామారావు మరియు సొసైటీ డైరెక్టర్లు నందిపాం నాగేశ్వరావు, చిక్కాల శ్రీనివాస రావు ల ప్రమాణస్వీకారం నకు ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ 20 సొసైటీల చైర్మన్లు హాజరయ్యారు,ముందుగా చైర్మన్ మాట్లాడటం జరిగింది ఆ తర్వాత రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు మాట్లాడుతూ..చైర్మన్గా నియమితులైన అందరూ కూడా బాధ్యతగా పని చేయాలని ,రైతులకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు,
శాసనసభ్యులు మాట్లాడుతూ పదవి వచ్చిన చైర్మన్లు డైరెక్టర్లు ఎంతో బాధ్యతగా పనిచేయాలని, రైతుకు కావలసిన ప్రతి ఒక్కటి కొరత లేకుండా పంపిణీ చేయాలని అలాగే ఎప్పటికప్పుడు సొసైటీ అభివృద్ధి విషయంలో ముందడుగు వేయాలని మరియు అనంతపురంలో జరుగుతున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం జరుగుతున్న సమయంలో నేపాల్ లో ఉన్నటువంటి భారతీయులు తిరిగి స్వదేశానికి తీసుకురావడం లో విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేశ్ చూపించిన చొరవ , కృషి ప్రశంసనీయమని ,అద్భుతం అని కొనియాడారు,ఆ తర్వాత పదవి వచ్చినవారు జాగ్రత్తగా చేయాలని పదవి రానివారు అసహనానికి లోనవ్వకుండా ఓపికతో ఉండాలని మీ పని మీరు పార్టీకి నిస్వార్ధంగా పనిచేయాలని పార్టీ మీకు సరైన సమయంలో మంచి పదవితో మిమ్మల్ని గౌరవిస్తుందని తెలియజేశారు,
ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డి, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దాసరి చంద్ర శేషు, పట్టణ పార్టీ అధ్యక్షులు తాటి అప్పారావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు చీదరాల మధుబాబు ,బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షురాలు విజయ కుమారి ,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శ్రీనివాసరావు , పార్టీ సీనియర్ నాయకులు చిట్లూరి ధర్మరాజు , కొత్తపూడి శేషగిరిరావు, పొదిలి రాయప్ప, పిఏసిఎస్ చైర్మన్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్లు సమస్యను కేంద్రం దృష్టికి తీసుకువెళ్లాలి

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు వినతిపత్రం...
ఏలూరు జిల్లా చింతలపూడి
గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని, ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ కు రైతులు వినతిపత్రం అందజేశారు.

శనివారం ఏలూరు ఎంపీ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ఎం.పీకి సమస్యలు విన్నవించారు. సర్వేస్ రోడ్లు నిర్మాణం జరగకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు.
ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల పోరాట కమిటీ నాయకులు వామిశెట్టి హరిబాబు, దేవరపల్లి సత్యనారాయణ, వందనపు సాయిబాబా, గోలి నర్సిరెడ్డి మాట్లాడారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మాణం చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే మన జిల్లాలో చింతలపూడి, టీ నర్సాపురం, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాల గుండా నిర్మాణం జరుగుతున్నదని,ఈ మండలాల్లో దాదాపు 31 గ్రామాలు మీదుగా హైవే వెళుతున్నదన్నారు.
ఈ గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ లేదని, అయితే రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద చెట్లు పెంచుతారని, వాటి బాగోగులకు అటు ఇటు మట్టి రోడ్డు ఉంటుందని, దాన్ని గ్రావెల్ రోడ్డు గా మార్చి రైతులకు ఉపయోగకరంగా తీసుకువస్తామని గతంలో హామీ ఇచ్చారని చెప్పారు. అయితే ప్రస్తుతం మట్టి రోడ్డు కూడా రైతులకు అందుబాటులో లేదన్నారు.. సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించకపోవడంతో చాలాచోట్ల రైతుల తమ పొలాలకు వెళ్లే మార్గాలు పూర్తిగా మూసుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల ప్రజలకు గ్రామాల మధ్య రహదారులు మూసుకుపోయాయని చెప్పారు. దీని వలన రైతులు, గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక అండర్ పాస్ నుండి మరొక అండర్ పాస్ కు వెళ్లేలా అనుసంధానం చేస్తూ సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని కోరారు.తగినంత ఎత్తు, వెడల్పులతో అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం జరగలేదన్నారు. వరి కోత మిషన్లు, లోడ్ చేసిన పామాయిల్ గెలల ట్రాక్టర్లు, ఇతర పంటలు తీసుకువెళ్లే వాహనాలు అండర్ పాస్ ల నుండి వెళ్లే అవకాశం లేకుండా పోయిందన్నారు. సర్వీస్ రోడ్డు మట్టి రోడ్డు కావడంతో ట్రాక్టర్లు లారీలు మట్టిలో కూరుకు పోతున్నాయన్నారు. అన్ని అండర్ పాస్ లను కలుపుతూ సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవే కు సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించేలా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.




సానుకూలంగా స్పందించిన ఎంపీ..
సానుకూలంగా స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ గ్రీన్ఫిల్డ్ హైవే సర్వీస్ రోడ్ల సమస్యపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు. హైవే అథారిటీ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.




# ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు

### ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లోపటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి ప్రైవేటు పాఠశాల గురుపూజోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజి రెడ్డి గత రెండు దశాబ్దాల కాలంగా ప్రతి ఏటా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ గురువులను సన్మానించడం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కే దక్కిందని ఎంపీ రఘునందన్ రావు కితాబునిచ్చారు.ప్రతి సంవత్సరం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల కోసం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయమని ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రశంసించారు. నవ సమాజ నిర్దేశకులు గురువులను సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. హాజరైన వివిధ శాఖల అధికారులు, ప్రైవేట్ పాఠశాలల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బటర్ ఫ్లయ్ లైట్లకు శంకుస్థాపన చేసిన టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు



రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 13:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఎస్సీ కాలనీ నుండి ప్రధాన రహదారి గుండా మెదక్ రోడ్డు బ్రిడ్జి వరకు డివైడర్ మధ్యలో నూతనంగా బటర్ ఫ్లయ్ లైట్లకు శనివారం నాడు టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట పట్టణంలో వెలుగులు విరజిమ్మే విధంగా 200 బటర్ ఫ్లయ్ లైట్ల ఏర్పాటు అభివృద్ధి కోసం దాదాపు ఒక కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరణ పనులు నెల రోజుల్లోపే పూర్తి చేస్తున్నామన్నారు.గత పది సంవత్సరాలుగా అంధకారంలో మగ్గుతున్న ఈ పట్టణాన్ని ఒక వెలుగు రేఖగా మన యువ ఎమ్మెల్యే రోహిత్ రావు ఎప్పుడైతే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పట్టణాల మాదిరిగా రామాయంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.మున్సిపాలిటీ లో ఎమ్మెల్యే రోహిత్ రావు 20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని అన్ని వార్డులలో మురుగు కాలువలు డ్రైనేజీ లాంటి అభివృద్ధి పనులు త్వరలో పూర్తి చేస్తున్నామన్నారు.రాబోయే బతుకమ్మ పండుగకు అన్ని చెరువుల వద్ద మహిళలు బతుకమ్మలతో వెళ్లడానికి లైట్లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.త్వరలో ఈ బటర్ ఫ్లయ్ లైట్లను ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్లోనే ఉన్నానన్న ఎమ్మెల్యే సభకు ఎందుకు రాలేదు?. -కేటీఆర్ కీలక వ్యాఖ్యలు!!

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్) : పార్టీ మారిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం కేటీఆర్ జోగులాంబ గద్వాల జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడారు. గద్వాలను అభివృద్ధి చేసింది కేసీఆరే అని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉమ్మడి పాలమూరు పచ్చగా మారిందని తెలిపారు. 'కాంగ్రెస్లో చేరబోనని ప్రస్తుత గద్వాల ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్లో చేరాల్సిన పరిస్థితే వస్తే తల రైలు కింద పెడతానని కూడా కూడా పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు. ఇప్పుడు ఆయన ఏ పార్టీతో కలిసి పనిచేస్తున్నారో అందరికీ తెలుసు. ప్రజల నుంచి కోర్టుల నుంచి మొట్టికాయలు వస్తుండటంతో ఇప్పుడు బీఆర్ఎస్లోలోనే ఉన్నానని మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్లోనే ఉండి ఉంటే.. ఇప్పుడు ఈ సభకు ఎందుకు రాలేదు. ఏది చెబితే అది నమ్మడానికి ప్రజలేం అమాయకులు కాదు. ఆరు నుంచి తొమ్మిది నెలల్లో తప్పకుండా గద్వాలలో ఉప ఎన్నిక రావడం ఖాయం. ఇక్కడ బీఆర్ఎస్ మళ్లీ గెలవడం ఖాయం. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు సీరియస్గా ఉంది. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయక తప్పదు' అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి రాజీనామా చేయక తప్పదు..

### -9 నెలల్లో ఎన్నికలు - కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు




గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్) : గద్వాల గర్జన సభలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ మారిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రాజీనామా చేయక తప్పదన్నారు. 6 నుంచి 9 నెలల్లో గద్వాలకు ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ చెప్పారు. దమ్ముంటే పార్టీ మారిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో రాజీనామా చేయించాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు. ఎన్నికల్లో చూసుకుందాం.. ఎవరి సత్తా ఏంటో తేలుతుందన్నారు.కాంగ్రెస్ నేతలు యూరియాను బ్లాక్ లో అమ్ముకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఎవరి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ లోకి వెళ్లారని ప్రశ్నించారు. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ యూరియా కష్టాలు, కరెంటు కోతలు వచ్చాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు కేటీఆర్. 20 లక్షల దళితబంధు హామీ ఏమైందని రేవంత్ సర్కార్ ను కేటీఆర్ నిలదీశారు. ఆడబిడ్డలకు స్కూటీ ఎక్కడిచ్చారని ప్రశ్నించారు.
రైతులు యూరియా దొరక్క అల్లాడిపోతున్నారు. గ్రూప్ ఉద్యోగాలు అమ్ముకుని రూ.1700 కోట్లు దండుకున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారు. నమ్ముకున్న ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచింది. గద్వాలను అభివృద్ధి చేసింది కేసీఆరే. పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు సీరియస్ గా ఉంది. పార్టీ మారిన 10మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయక తప్పదు" అని కేటీఆర్ అన్నారు.

### ఐలాపూర్ తాండ గ్రామ పెద్దలు సేవాలాల్ మహారాజ్ దీక్ష తీసుకున్న... స్వాములు ఈర్ల రాజు ముదిరాజుని కలవడం జరిగింది




అమీన్పూర్, (శుభోదయం న్యూస్): పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ ఐలాపూర్ తాండ గ్రామ పెద్దలు సేవాలాల్ మహారాజ్ దీక్ష తీసుకున్న స్వాములు అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మండల భారతీయ జనతా పార్టీ ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు బాబు నాయక్, సీనియర్ నాయకులు రామచంద్ర నాయక్, పరుశురాం నాయక్, లోకేష్ నాయక్ మరియు యువకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ"సేవాలాల్ మహారాజ్ బోధనలు మనకు మార్గదర్శకం. ఆయన చూపిన నడవడి మార్గంలో నడిస్తే సమాజ%శీ% అభివృద్ధి అవుతుంది. మన యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ సేవ చేయాలి, ఐక్యతగా ఉండాలి" అని భక్తి భావంతో పేర్కొన్నారు.

### తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్



అమీన్పూర్, (శుభోదయం న్యూస్): భక్తి విశ్వాసంతో ఐలాపూర్ మాణిక్ యాదవ్ స్నేహితులతో తిరుమల శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీవారి కటాక్షం ఎల్లప్పుడూ మన మీద ఉండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో ఉండాలి అని భగవంతుడిని ప్రార్థించారు.ఆధ్యాత్మిక క్షణాలు జీవితాంతం మధురస్మృతులుగా నిలుస్తాయి అని అభిప్రాయపడ్డారు.



## జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార ఆధ్వర్యంలో బీజేపీలో చేరికలు

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 13( శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ వార్డు మెంబర్ లు గొట్టం సంజీవ్ తో పాటు రాజాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు శనివారం బీజేపీలో చేరారు. వారికి జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార, జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణాతార, బిచ్కుంద మండల పార్టీ అధ్యక్షులు శెట్పలి విష్ణు, రాజాపూర్ బూత్ అధ్యక్షులు చంద్రపాల్, జనరల్ సెక్రెటరీ జాదవ్ పండరి, ముత్యం పిరాజీ, మాజీ మండలాధ్యక్షులు కిష్టారెడ్డి, మల్లికార్జున్ దేశాయ్ భాజపా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు చిత్రపటాలకు పాలాభిషేకం

### నిధులు మంజూరు చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన నాయకులు

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 13(శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం డోంగ్లి మండలం మొఘ-మద్నూర్ రోడ్డు బ్రిడ్జి, కూలిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ సమస్యను మద్నూర్ ఎఎంసి వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మూడు రోజుల్లోనే కల్వర్టు నిర్మాణం కోసం రూ.30 లక్షలు నిర్మాణానికి 35 లక్షలు మురికి కాలువ నిర్మాణానికి 10 లక్షలు దాదాపు కోటి రూపాయల వరకు అలాగే లింబూర్- వాడి అభివృద్ధి పనులకు 50 లక్షలు మంజూరు చేసినందుకు శనివారం కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు చిత్రపటానికి శనివారం మొఘ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ... ఇలాంటి ఎమ్మెల్యే దొరకడం అదృష్టకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, గ్రామ ప్రజలు కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు





## డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -సిద్దిపేటలో అవగాహన కార్యక్రమం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్):
ప్రతి ఒక్కరు డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్స్ , తెలంగాణ ఈగల్ సోల్జర్స్ రాధారి నాగరాజు, నవీన్ కుమార్ లు అన్నారు.శనివారం జిల్లా కేంద్రం లోని ఇందిరా నగర్ ఉన్నత పాఠశాలలో అర్బన్ ఎం ఈ ఓ రాజప్రభాకర్ రెడ్డి విద్యార్థిని, విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
చిన్నతనం నుండే డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలవకుండా సమాజం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్ వాడకం ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు కుటుంబాలను కూడా దుర్భర పరిస్థితుల్లోకి నెడుతుందని వివరించారు.ఒకసారి అలవాటు పడ్డాక బయటపడటం చాలా కష్టమని, సోషల్ మీడియా, చెడు స్నేహితుల ప్రభావం నుంచి దూరంగా ఉండాలని సూచించారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి ఉంచి సమయానుకూలంగా సలహాలు ఇవ్వాలని కోరారు.విద్యార్థులు క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉపాధ్యాయులు అందరితో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ నాకర్ రెడ్డి, విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మద్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

### -ఉన్నత విద్య కోసం సద్వినియోగం చేసోకండి : ప్రిన్సిపాల్ అశోక్

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 13(శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా మద్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఇంటర్ పాసైనా వారు డిగ్రీ లో అడ్మిషన్ తీసుకునే వారికి స్పాట్ అడ్మిషన్ ఈ నెల సెప్టెంబర్ 15, 16 తేదీలలో నేరుగా ఆయా సంబంధిత సబ్జెక్టులలో అడ్మిషన్లు పొంది ఉన్నత విద్యా అర్జించాలని మద్నూర్ కెంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అనుభవం కలిగిన లెక్చరర్ల బృందం సభ్యుల ద్వారా నాణ్యమైన విద్యా పొందాలని డిగ్రీ కళాశాలలో ఈ క్రింది గ్రూప్ 1) ఎంపీసి, 2) బైపీసీ, 3)బి.ఏ, 4) బి. కామ్. గ్రూప్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అడ్మిషన్లు పొందే వారు నేరుగా మద్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళశాలకు వచ్చి అడ్మిషన్లు తీసుకోవాలని కోరారు.అడ్మిషన్ల కొరకు ఇంటర్ పాస్ మెమో, బోనఫాయిడ్, టి. సి, ఆధార్ కార్డు, క్యాస్ట్, ఇనాకం, పత్రాలు తీస్కొని వచ్చి అడ్మిషన్లు పొందాలని కోరారు.





## కార్పొరేషన్ డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్ కి ఘనసన్మానం మహిళ నాయకులు

బాపట్ల, (శుభోదయం న్యూస్) : బాపట్ల తెలుగుదేశం పార్టీ పార్లమెంటు మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రికి చిరు సత్కారం ఈరోజు స్టేట్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి ని మర్యాదపూర్వకంగా కలిసి వారిని సన్మానించిన బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి పార్లమెంట్ మహిళా కార్యదర్శి కూచిపూడి ఝాన్సీ రాణి సీనియర్ నాయకురాలు గిరిజారాణి షేక్ నజ్మా మస్తాన్ బి పద్మ మహిళా నాయకులు ఘనంగా వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది

## ఈనెల 15న తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి..

### కొలిమి మల్లేశంఎమ్మెస్ పి ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రటరీ..

### కెమ్మసారం అశోక్ వి హెచ్ పిఎస్ నియోజవర్గ ఇన్చార్జి..



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డిఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టి, బహిరంగ సభలల్లో చెప్పిన హామీలలో ఒకటైన చేయూత (వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత,చేనేత, బీడీ కార్మికులు) మరియు వికలాంగుల పెన్షన్లను 2016-4016, 4016-6016 పెంచుతానని ఎలక్షన్లలో నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన ఆదేశాలతో ఈ నెల 15 తేదీన చేయూత పెన్షన్ దారులు మరియు వికలాంగులతో ఎమ్మార్వో కార్యాలయాన్ని విహెచ్పిఎస్, ఎమ్మార్పీఎస్,అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ముట్టడించడం జరుగుతుంది.కావున మండలంలోని పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి.ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమించడం జరుగుతుంది. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచని పక్షంలో రాబోవు స్థానిక ఎలక్షన్లల్లో పెన్షన్ దారుల వ్యాతరేకతను చవి చూడవలిసి వస్తుందని డిమాండ్ చేస్తున్నాం. ఈ రోజు విలేకరులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విహెచ్పిఎస్. రాజేష్ టౌన్ ప్రెసిడెంట్ బీసీ సంఘం నాయకులు సాయి ముదిరాజ్. కుర్ర ఎల్లం తదితరులు పాల్గొనడం జరిగింది.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 85 మందికి రూ. 72,600/- రూపాయల జరిమానా..



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్): సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 85 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట 1%ర్% అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి వి. తరణి, గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 85 మందికి ? 72,600/-వేల రూపాయల జరిమాన విధించారు..ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.కె. ప్రవీణ్ కుమార్..సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్.

## నరేంద్ర మహారాజ్ స్వామీజీని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే షిండే

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 12 (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని దోస్పల్లి శ్రీ జగద్గురు నరేంద్ర మహారాజ్ స్వామి వారి పీఠం నందు భక్తులతో శనివారం కిటకిటలాడింది. ఈ సందర్భంగా జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే జగద్గురు శ్రీ నరేంద్ర మహారాజ్ జీ స్వామి ఆశీస్సులను పొందారు. తెలంగాణ దక్షిణపీఠాధిపతి జగద్గురు శ్రీ నరేంద్ర మహారాజ్ స్వామి వారి ఆశీస్సుల కోసం ఆ గ్రామం భక్తుల ఎగబడ్డారు. వేలాదిమంది భక్తులు తరలివచ్చి, భక్తినినాదాలతో ఆకాశం మార్మోగగా, దోస్పల్లి చరిత్రలో ఒక కొత్త ఆధ్యాత్మిక అధ్యాయం రాసుకుపోయింది. ఈ మహోత్సవంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే శ్రీ హన్మంత్ షిండే పాల్గొని, వినమ్రతతో స్వామి వారిని దర్శించుకుని పాదప్రణామం చేశారు. అనంతరం స్వామి నరేంద్ర మహారాజ్ జీ స్వామి వారు ఆయనను ఆశీర్వదించి, "ప్రజాసేవ ధర్మసేవ" అని ఉద్బోధించారు. ప్రజల కోసం మరింత శక్తి, ఆధ్యాత్మిక బలం తో సేవ చేయాలని, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆశీస్సులు ప్రసాదించారు.నా జుక్కల్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఆనందంగా జీవించాలని మనసారా కోరుకుంటున్నాను" అని



మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. స్వామి వారి సత్సంగాన్ని వినేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు, ఆధ్యాత్మిక ప్రేమికులు, స్థానికులు తరలి వచ్చారు

## ఆధైర్య పడొద్దు అండగా ఉంటా

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ...

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్):
సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్ రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు ఎల్లప్పుడూ అండగా ఉంటానాని అన్నారు . ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ పుల్లూరు మాజీ సర్పంచ్ పల్లె నరేష్ గౌడ్,
ఎంపీపీ రామచంద్రరావు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్ వర్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నక్క రాజేందర్, చింతకుంట మల్లేశం తదితరులు పాల్గొన్నారు..



## పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం : కమిషనర్ అనురాధ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్): పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం తేదీ: 12-09-2025 రాత్రి " "సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని "ఎన్సాన్ పల్లి, గ్రామంలో నిర్వహించడం జరిగిందిత్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ ఈ సందర్భంగా మాట్లాడుతూగంజాయి ఇతర మత్తుపదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో కూడా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని ఎక్కడికి వెళుతున్నారు ఎవరెవరితో తిరుగుతున్నారు ఒక కన్నేసి ఉంచాలని తెలిపారు ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు అయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న డి అడిక్షన్ సెంటర్లో చికిత్స మరియు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
ఆశ, భయము, మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి, బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు, అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ డీటెయిల్స్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.
ఇప్పుడే వస్తాము తక్కువ దూరం కదా అని హెల్మెట్ పెట్టుకోకుండా అశ్రద్ధ చేయవద్దు, రోడ్డు ప్రమాదం ఎవరికి ఎప్పుడు ఎలా జరుగుతుందో ఎవ్వరూ ఊహించలేరు, ఎంత పెద్ద రోడ్డు ప్రమాదమైన తలకు దెబ్బతలగకుండా ఉంటే బతికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు రోడ్డు విశాలంగా అయినందున రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలిసీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు.
ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దు.
మూఢనమ్మకాలు, చేతబడులు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యులు రాజేష్, భాస్కర్, యాదగిరి, నర్సింలు, బాబు, మంజుల, రాజమణి, వెంకటేష్ నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు ప్రజాప్రతినిధులు, యువతి యువకులు, తదితరులు పాల్గొన్నారు..

